ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య




గురువారం 29 ఫిబ్రవరి 2024 , పేజీలు 10

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




5 / లో

## విద్యార్థులకు పరిక్ష కేంద్రాల వద్ద అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలి

**-పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు పరిక్ష కేంద్రాల వద్ద అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు) పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాలను పరిశీలించి, విద్యార్థుల హాజరు, సిసి కెమెరా, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాల పై ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు,ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటించాలి సూచించారు.జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం పరీక్షలు వ్రాస్తున్న 10,424 మందికి గాను 9690మంది పరీక్షలకు హాజరయ్యారని, 734 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి రవిందర్, ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 6999 మందికి గాను 6465 మంది హాజరయ్యారని,534 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారిపరశురామ్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి..జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పి.టి.సి. లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సెట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్షలలో విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. ద్వారా సమయానుకూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 4 వేల 745 మంది జనరల్, 880 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా మొదటి రోజున 4 వేల 521 మంది జనరల్, 798 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీడీ కార్మికుల ఉపాధి భద్రత కోసం పోరాడుదాం

**-ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్**

**భైంసా,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

బీడీ కార్మికుల ఉపాధి,భద్రత కోసం,ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ఉద్యమించాలని ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ కార్మికులకు పిలుపును ఇచ్చారు.తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ సంవత్సర ముగింపు సభ భైంసా పట్టణంలోని కె.ఎస్ గార్డెన్ లో రాష్ట్ర అధ్యక్షులు సిఎస్ భూమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీడీ పరిశ్రమను దెబ్బతీయడానికి అనేక కుట్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు.కోప్టా చట్టం పేరుతో బీడీ పరిశ్రమను దెబ్బతీస్తోందని అన్నారు.బీడీ కార్మికులకు ప్రత్యమ్నయ ఉపాధిని చూపించాలని, లేనిచో కార్మికుల కోపాగ్నికి బలికాక తప్పదని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను తెచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తోందని,దేశంలో 40 కోట్ల మంది కార్మికులకు పి.యఫ్, ఈఎస్ఐ చట్టాలు అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో మోడీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీడీ కార్మికులకు 4000 జీవన భృతిని వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డిని





ఆయన కోరారు.ఈ సభలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి. భూమన్న, ప్రధాన కార్యదర్శి బి సూర్య శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిత,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి బీడీ కార్మికుల బియ్యపు ఈఎస్ఐ ఆకు,తంబాకు,బట్వాడా శ్రమ దోపిడీకి, వేధింపులకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర యూనియన్ కు ఉందని వారు తెలిపారు.జీవన భృతి అమలు కోసం ఆందోళన చేసి కార్మికుల పక్షాన నిలబడిందని వారు తెలిపారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా కార్యదర్శి రాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు ఖాజా మొయినుద్దీన్, సునాకారి రాజేష్, మాట్లాడారు.సభలో రాష్ట్ర నాయకులు సుప్రియ, గంగాధర్,చిట్టక్క,డి.అరుణ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు, వెంకట్ నారాయణ,అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్,రాష్ట్ర కోశాధికారి మల్లన్న,జ్యోతి,రంజిత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తలమడుగు జాతర ప్రారంభం

- శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి మరో రెండు రోజులు.
- జాతరను పురస్కరించుకొని క్రికెట్ కబడ్డీ పోటీలు

**తలమడుగు,ఫిబ్రవరి28,సూర్య మేజర్ న్యూస్**



తలమడుగు మండల కేంద్రంలో ప్రతి ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా శోభాకృత్ నామ సంవత్సర మాఘ మాస కృష్ణపక్ష పంచమి రోజున అంటే ఈనెల 29 నుంచి వచ్చేనెల రెండో తారీకు వరకు అంటే శనివారం వరకు పాంచరాత్రగమ సహితంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ రథోత్సవము సందర్భంగా తలమడుగు ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జాతర నిర్వహించబడుతుంది. గత పది రోజుల నుంచి ఆలయమంతా రంగురంగుల విద్యుత్ కాంతుల నడుమ ఏడుకొండల స్వామి ఆలయం వచ్చే భక్తులకు కనువిందు పరుస్తుంది. వేద పండితుల మంత్రోత్సాహాల నడుమ మొదటిరోజు గురువారం పుణ్యవచనము రక్షబంధనం మృత్యగ్రహణము, అంకురార్పణ దీక్షాధారణ అగ్ని ప్రతిష్ఠ గరుడ ఆవిష్కరణ ,గరుడ వివాహము రెండవ రోజు అంటే శుక్రవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అభిషేకం లక్ష్మీనారాయణ హవనం, ఆయా ఆహనాలు నామ పారాయణం, సామూహిక కుంకుమార్చనలు భలిహరణం సహస్ర దీపాలంకరణ ఈరోజు శనివారం మహాపూర్ణాహుతి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం గ్రామం పురవీధులలో స్వామివారి రథోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం స్థానికులు బాలాజీ దీక్షను తీసుకొని 11 రోజులపాటు ఆలయంలో స్వామివారి సేవలో లీనమైపోయి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ ఏడాది కూడా దాదాపు 25 మందికి పైగా దీక్షలు తీసుకోవడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలకు స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఆదివాసి గిరిజనులు జిల్లావాసులు అంతేకాకుండా పక్కనే ఉన్న మహారాష్ట్ర రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని వారి మొక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్రికెట్ మరియు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కళ్యాణ రథోత్సవాన్ని తిలకించడానికి వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.



## ముసలమ్మ శివాలయం నూతన కమిటీ ఎన్నిక



**చింతలమానేపల్లి ,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామంలోని ముసలమ్మ గుట్ట అటవీ ప్రాంతంలోని శివాలయం నూతన కమిటీని బుధవారం గ్రామస్తులు ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నికాడి గణేష్, అధ్యక్షుడిగా చౌదరి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్గా వాగుమారి వైకుంఠం, ప్రధాన కార్యదర్శిగా బుజాడి రాజు, కోశాధికారిగా చౌదరి సంతోష్, ఉపాధ్యక్షుడిగా జునుగరి మోహన్, సహాయ కార్యదర్శులుగా చౌదరి రంగన్న,నాయిని తిరుపతి మీడియా ఇన్చార్జి శివాజీ రాజా, సలహాదారులుగా చౌదరి నారాయణ మునుముందు ఆలయమును మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.త్వరలో జరగనున్న శివరాత్రి జాతరను ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**పెంచికల్పేట,ఫిబ్రవరి28,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ఈ మడలంలోని బుధవారం ఉదయం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా జెడ్ పి ఎస్ ఎస్ పెంచికల్పేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల విజ్ఞానమేళ నిర్వహించారు.సివి రామన్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో అలంకరించి,సైన్స్ యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తిని రేకెత్తించే వివిధ కార్యక్రమాలు పోటీలు నిర్వహించారు పిల్లలకు ఉపన్యాస మరియు డ్రాయింగ్ నమూనాలా తయారీ చేయించి అందరు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం వీక్షించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల , ఉపాధ్యాయులు యాదగిరి, షేక్ బడే సాహెబ్ సుజాత నగేష్ . కళావతి లక్ష్మి భారతి శ్రీధర్ రమాదేవి సాదియా సాయి తేజ పాల్గొన్నారు.

## బాధితురాలికి ఫోన్ అందజేత

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను సి పి ఆర్ పి పోర్టల్ ద్వారా కనుక్కొని బాధితురాలికి పోలీసులు అప్పగించారు.బెల్లంపల్లి 1 టౌన్ ఎస్ హెచ్ ఓ .దేవయ్య మాట్లాడుతూ.పట్టణానికి చెందిన సంధ్య మొబైల్ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సి .పి . ఆర్. పి పోర్టల్ లో వివరాలు నమోదు చేసి మొబైల్ ను కనుక్కొని ఆమెకు అందజేసినట్లు సిఐ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని దొంగతనమైన పోగొట్టుకున్న పోలీస్ వారికి కంప్లైంట్ చేయాలని ఆన్లైన్ మోసాలు చాలా పెరిగాయని ప్రజలు వాట్సాప్లో వస్తున్న మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లేట్ చేయాలని వారు అన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## - మందమర్రి ఏరియా జిఎం ఎ. మనోహర్

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి28,సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా ఆర్కే వన్ ఏ లో ఈనెల 21 నుండి 24



వరకు జరుపుకున్న సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ. మనోహర్ అన్నారు, ఇందులో భాగంగా ఆర్కే వన్ ఎ గని సమీపన కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ పెద్దల వద్ద తిరుగువారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎ. మనోహర్, ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఆర్కే1ఏ మేనేజర్ జయంత్ కుమార్, కేకే-5 వెల్ఫేర్ ఆఫీసర్ కార్తీక్, గుర్తింపు సంఘం మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలీంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి ఏరియా



బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, సుదర్శన్, లింగయ్య గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శులు ఆర్కే వన్ ఎ పిట్ సెక్రెటరీ వినయ్ కుమార్, కేకే-5 సంపత్, ఆర్కేపీ సిహెచ్ పి హరి రామకృష్ణ , టీబీజీకేస్ నాయకుడు మేడిపల్లి సంపత్, మందమర్రి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**ఒభైంసా,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్ మాట్లాడుతూ సైన్స్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు రూపొందించిన పరికల్పనలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గంధం సాయినాథ్, సైన్స్ ఉపాధ్యాయులు సలావుద్దీన్, నాజ్నిన్ తబుస్సుం, నర్సింగ్ ఆఫీసర్ దీప్తి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## గుడిహత్నూర్ ఎంపీపీ ఎన్నిక వాయిదా

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 28 మేజర్ సూర్యన్యూస్**

గుడిహత్నూర్ ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీ కి చెందిన ఎంపిటిసిలు హాజరయ్యారు ఎంపీపీ గా పోటీ చేసేందుకు మన్నూర్ కు చెందిన బీఆర్ ఎస్ ఎంపీటీసీ కేంద్రే జ్ఞానోబా నామినేషన్ వేయగా తోషం, మచ్చాపూర్ ఎంపిటిసిలు సాగిర్ ఖాన్, జాదవ్ వచ్చల మద్దతు పలికారు కాంగ్రెస్ పార్టీ నుండి గురుజ ఎంపిటిసి పెందూర్ లలిత ఎంపీపీ కి నామినేషన్ వేయగా ఆమెకు సీతాగొంది గుడిహత్నూర్ 1ఎంపిటిసిలు చిట్యాల కృష్ణవేణి, అంకతి సవిత మద్దతు తెలిపారు బీజేపీ ఇద్దరు ఎంపిటిసిలు ఎవరికి మద్దతు తెలుపలేదు కొద్దిసేపు వేచి చూడగా ఎవరికి సరైన మెజార్టీ రాకపోవడంతో ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు మళ్ళీ గురువారం ఎన్నిక నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహ్మద్ అబ్దుల్ హై, జడ్పి సూపర్ డెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ పాఠశాల,కలశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటి గుర్తింపును రద్దు చేయాలి

### - చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ



**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలలో లక్షల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలు ర్యాంకుల పేరుతో విద్యార్థులని ఒత్తిడి చేస్తూ ఆ ఒత్తిడికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నారు అలాంటి పాఠశాలల,కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటి గుర్తింపును రద్దు చేయాలని బుధవారం టివియువి,జెవిఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్,జాతీయ విద్యార్థి సమేక్య జెవిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి వారి బిడ్డలకు బంగారి భవిష్యత్తును కల్పించలనే ఉద్దేశంతో కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో చేర్పించడం జరుగుతుంది. దీన్నే ఆసరాగా చేసుకుని కార్పొరేట్ పాఠశాలల,కళాశాలల యాజమాన్యాలు రెక్కాడితే కానీ డొక్కాడని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి లక్షల్లో ఫీజులను వసూలు చేస్తూ వారి రక్తాన్ని జలగల్లా తాగుతున్నారని అన్నారు. అంతేకాకుండా సుదూర ప్రాంతాల్లో నుండి కార్పొరేట్ పాఠశాలల, కలశాలల వద్దకు చదువుల కోసం వచ్చిన వారు యాజమాన్యాలు నిర్వహించే హాస్టల్‌లోనే ఉండేలా కట్టు దిట్టం అయిన నియమనిబంధనలను పెట్టి యాజమాన్యాలు నిర్వహించే హాస్టల్లోనే ఉంచుతున్నారని అన్నారు. అమాయకులైన తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వారి వద్ద నుంచి హాస్టల్ పేరుతో స్పెషల్ క్లాస్ పేరుతో కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలలో ర్యాంకుల పేరుతో అమాయకులైన విద్యార్థిని, విద్యార్థులను మనుషుల్లా కాకుండా యంత్రాల మార్చి కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు చదువుల పేరుతో వారిని హింసిస్తున్నారన్నారు. విద్యార్థులు యాజమాన్యాలు పెట్టే ఇబ్బందులను విద్యార్థిని,విద్యార్థులు తట్టుకోలేక హాస్టల్ గదులలోనే ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. వీటిపై సంబంధిత కుటుంబ సభ్యులు,విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ కమిటీ,మరి ఇతర సంఘాలు రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదని, వాటిని కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలు ఆసరాగా చేసుకుని విద్యను వ్యాపారం చేసి విద్యార్థిని,విద్యార్థులను బలి తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర గవర్నర్ స్పందించి విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలపై చర్యలు తీసుకోవలని అలాగే ఇంతకుముందు జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆత్మహత్యకు కారకులైన కార్పొరేట్ పాఠశాల,కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి పాఠశాలల కళాశాల గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సైకి వినతి పత్రం ఇచ్చారు.

## ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త అవ్వాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఖానాపూర్‌లోని విజేత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ సి. వి. రామన్ విశిష్టతలను, భారత శాస్త్రవేత్తలు గురించి, వారు చేసిన సేవల గురించి వివరించి చెప్పారు. ప్రతి విద్యార్థి ఒక శాస్త్ర వేత్త అవ్వాలి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య



# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 3వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



తుకారాం భట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై జిల్లా గ్రామీణ అభివృద్ధి, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ ను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలు 57 వేల 362 మంది ఉన్నారని, వీరందరికీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీన పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కొరకు జిల్లాలో 672 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 78 మంది సూపర్వైజర్లను నియమించడంతో పాటు 22 మొబైల్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 3వ తేదీన వ్యాక్సినేషన్ కానీ పిల్లల కొరకు 4, 5 తేదీలలో ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా 100 శాతం కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు ఐ. సి. డి. ఎస్., ఐ. కె. పి., మెప్మా, సహాయ సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేసేందుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, విద్యాశాఖ పరీక్షల కమిషనర్ ఉదయ్ బాబు, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డా. సిద్ధార్థ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**భైంసా,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని వికాస్ హైస్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ చారి మాట్లాడుతూ సి.వి.రామన్ నోబెల్ బహుమతి పొందిన రోజునే జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీనా,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ కజ్జర్ల పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

**తలమడుగు,ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో అంగరంగ వైభవంగా జాతీయ సైన్స్ డే సెలబ్రేషన్ ను విద్యార్థుల సమక్షంలో జరిపారు. ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థులు సివి రామన్ చిత్రపటానికి పుష్పాలు అర్పించి అనంతరం సైన్స్ డే ను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు జ్యోతి మాట్లాడుతూ సివి రామన్ గురించి అదే విధంగా ఆయన చేసిన పనుల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, రాజు, నగేష్, చిన్నయ్య, సంతోషి విద్యార్థులు పాల్గొన్నారు.



# మహాగాం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**భైంసా,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహగం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో భారతరత్న,నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి రామన్ ఫిబ్రవరి 28న "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్,పాఠశాల ఉపాధ్యాయులు కడారి దశరథ్,సత్యనారాయణ, శ్రీనివాస్,కృష్ణారావు,గజేందర్,సతీష్,సుజాత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆచార్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**భైంసా,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ మధుకర్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో సర్ సి.వి రామన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ ఏజీఎం నికోలస్‌కు సన్మానం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి పర్సనల్ డీజీఎం అరవింద రావు అధికారులతో కలిసి ఏరియా కి వచ్చిన ఎడ్యుకేషన్ ఏజీఎం కార్పొరేట్ నికోలస్ ని సన్మానించడం జర్గింది. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ మాట్లాడుతూ ఏరియాలో పర్సనల్ డీజీఎం గా పని చేసి పదోన్నతి పై వెళ్లిన నికోలస్ అభినందనియులని, ఎడ్యుకేషన్ విభాగంలో అనేక మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం రాజేశ్వర్, డివై పిఎంలు ఎస్ రాజేశ్వర్ రావు, రాజేష్, దేవేంద్ర రెడ్డి, డివై ఎఫ్ఎం కాంత రావు, సీనియర్ పో కాంతారావు తదితరులు పాల్గొన్నారు.




సూర్య


# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి28, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్షలలో భాగంగా జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శైలజతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావులేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. ద్వారా





సమయానుకూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 6 వేల 63మంది జనరల్, 1 వేయి 132 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా మొదటి రోజున 5 వేల 672 మందిజనరల్, 1 వేయి 39 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అనంతరం డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్తో కలిసి మిమ్స్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బదిలీ

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా



రాజర్షిషా



రాహుల్ రాజ్

కలెక్టర్గా పని చేస్తున్న రాహుల్ రాజ్ బదిలీ అయ్యారు.ఆయనకు బదులు మెదక్ జిల్లా కలెక్టర్గా పని చేస్తున్న రాజర్షిషా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టనున్నారు.అదేవిధంగా ఆదిలాబాద్ ఆర్ డి వో గా పని చేస్తున్న స్రవంతి,బదిలీపై వరంగల్ జిల్లాకు వెళ్లారు. వరంగల్ జిల్లా ఆర్డీఓ గా పని చేస్తున్న అంబాదాసు రాజేశ్వర్,ఆదిలాబాద్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు తెలిపారు.

# టైలర్స్ డే సందర్భంగా మేరు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**



టైలర్స్ డే సందర్భంగా కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్ లోని శివాలయం లో మేరు సంఘం మండల అధ్యక్షుడు రామగిరి అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మేరు సంఘం అధ్యక్షుడు రామగిరి అశోక్ మాట్లాడుతూ మేరు డే అనేది నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు, మేరు డే ని అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని కోరారు, మేరు డే నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది, మా కుల బంధావులందరు కలిసి మేరు డే నిర్వహించుకొని సంబరాలు జరుపుకుంటామని అన్నారు,ఈ కార్యక్రమంలో హక్కు విజయ్, రాపర్తి పోషన్న, రాచర్ల సత్యనారాయణ, నాగరాజు,శేఖర్, సురేష్, సరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారికి సన్మానం

**నిర్మల్ ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ప్రాంతీయ రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దుర్గ ప్రసాద్ ను భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ బుధవారం చించోలిలోని రవాణా శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# విద్యార్థులకు అర్థం అయ్యేలా విద్యా బోధన చేయాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్** ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా బుధవారం ఏ. ఎం. ఓ. శ్రీనివాస్, రూమ్ టు రీడ్ జిల్లా లీడ్ జెన్నిఫర్, ఎం. ఎన్. ఓ. అంజయ్య తో కలిసి జిల్లాలోని తిర్యాణి మండలంలోని గంభీరావుపేట లో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, గుడిపేటలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పిల్లల అభ్యాసన ఫలితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు వినూత్న పద్ధతుల ద్వారా విద్యాబోధన చేయాలని తెలిపారు. ధ్వని గుర్తింపు, అక్షర గుర్తింపుతో పాటు చదవడం, రాయడం, చదివినది అర్థం చేసుకునేలా పిల్లలకు వివరంగా బోధించాలని సూచించారు. రూమ్ టు రీడ్ వర అందించిన కథల పుస్తకాలు, లిటరసీ క్లౌడ్ లోని కథల గురించి వివరించడంతో పాటు విద్యార్థులతో వర్క్ బుక్స్ తో సాధన చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల



ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య




# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రి రిజిస్టర్లు, బయోమెట్రిక్ అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారితో స్నేహపూర్వకంగా మెదలాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ విధులలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో చేపట్టే అన్ని సేవలను అందించాలని, జిల్లాలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అనుకూలంగా





అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ఈ – ఔషధ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళల వివరాలను నమోదు చేయాలని, గర్భిణులకు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని, ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

**సోన్,ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల ప్రీసైడింగ్ అధికారిగా వ్యవహరించిన జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు ఐదుగురు ఎంపీటీసీలు బర్ల మానస రెడ్డి, మెట్టు రాజేశ్వర్,అంకుల నాగయ్య, మార మల్కవ్వ,దాసరి లింగవ్వ హాజరు కావడంతో న్యూ వెల్మల్ ఎంపీటీసీ అంకుల నాగయ్యను ప్రతిపాదించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అంకుల నాగయ్యకు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన నరసింహారెడ్డి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎన్నికల అధికారి నరసింహారెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అంకుల నాగయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బర్ల మానస హరీష్రెడ్డి,ఎంపీడీవో సురేష్,ఎంపిఓ కలీం,ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# చనిపోయిన ఎస్ ఆర్ పి త్రీ గని కార్మికునికి సంతాపం



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:** ఎస్ ఆర్ పి త్రీ గని లో సపోర్ట్ మెన్ పనిచేస్తున్న అహ్మద్ పాషా ఈనెల 24న శనివారం రోజున బైక్ ఆక్సిడెంట్ కు గురై రెండు రోజు లు కరీంనగర్ అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించినారు. బుధవారం ఉదయం ఫస్ట్ షిఫ్టులో ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఆయన మృతికి సంతాపం తెలిపినారు. ఈ సందర్భంగా వారు ఎస్ఆర్పి త్రీ మేనేజర్ ను కలిసి కార్మికుల క్యాంటీన్, కార్మికుల సమస్యల గురించి చర్చించినారు. అనంతరం ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి మేరకు కార్మికులకు ఒక కోటి రూపాయల ప్రమాద బీమా, బ్యాంక్ అగ్రిమెంటుల గురించి కార్మికులకు వివరించినారు.ఈ కార్యక్రమంలో గరిగేస్వామి, గోపాల్ రెడ్డి, మనోజ్ కుమార్, గణపతి మహేష్, నీలం సదయ్య, వెంగళ కుమారస్వామి, ఫిట్ సెక్రటరీ పెట్టం శ్రీనివాస్, సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం




**భైంసా,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్** ముధోల్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర పుస్తక రచన కొరకు భైంసా పట్టణానికి చెందిన ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమకారుల యొక్క వివరాలను సేకరించారు.ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,ప్రధాన సంపాదకులు సోమా జనార్దన్ రెడ్డి,సహ సంపాదకులు పుండలిక్ రావు,ఉద్యమకారులు విలాస్ గాదేవార్, శంకర్ బచ్చువార్,గిరిధర్ జంగ్మే,భీమ్రావ్ డోంగ్రే,రావుల నరసయ్య,బోసి కిషన్,మాణిక్ దగడే,గంధం శ్రీనివాస్,గౌతం పింగ్లే,శ్రీకాంత్ కులకర్ణి పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ పరిధిలోకి గండి రామన్న సాయిబాబా ఆలయం

**నిర్మల్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**






నిర్మల్లోని గండి రామన్న సాయిబాబా మందిరంపై గత కొన్ని రోజులుగా వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ ఆలయాన్ని కొందరు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు కొంతమంది భక్తులు దేవాదాయ శాఖ వారికి ఫిర్యాదు చేశారు. దీంతో గండి రామన్న సాయిబాబా ఆలయాన్ని దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ ఆలయానికి ఈవోగా రమేష్ ను నియమించినట్లు దేవదాయ శాఖ అధికారులు తెలిపారు.

# మహిళల రక్షణకు భరోసా "సఖి కేంద్రం" జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్ :**

బాలికలు, యువతులు, మహిళల రక్షణకు భరోసాగా సఖి కేంద్రం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా బాలికలు, యువతులు, మహిళలకు రక్షణ కల్పించి, పోలీసు, వైద్య ఆరోగ్య, న్యాయ శాఖల సమన్వయంతో సేవలు అందించడం జరుగుతుందని






తెలిపారు. లైంగిక వేధింపులు, గృహహింసకు గురైన మహిళలకు ఆశ్రయం కల్పించడంతో పాటు సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా మహిళలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు, యువతులకు సమాజంలో ఎదురయ్యే వేధింపులపై తగు నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏలకవ్య ఆశ్రమాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆనంద్, సఖి కేంద్రం పరిపాలన అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1వ తేదీ నుండి గృహజ్యోతి పథకం అమలు - విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 18 జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు మార్చి 1వ తేదీ నుండి గృహజ్యోతి పథకం అమలు చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, అర్హులైన వారికి మార్చి 1వ తేదీ నుండి గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు జీరో బిల్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే గృహజ్యోతి పథకం పొందడానికి అర్హులై ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుండా, ప్రజాపాలన దరఖాస్తుల్లో ఏవైనా వివరాలు సరైనవి లేకపోయినా, లబ్ధి పొందక పోయినా తమ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం , మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబర్, తెల్ల రేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గృహజ్యోతి పథకం అర్హత కలిగిన విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సమర్పించిన దరఖాస్తు ధ్రువీకరించిన తర్వాత మాకు నమోదు కోసం పంపిస్తారని, అర్హత కలిగిన వారి వివరాలను విద్యుత్ శాఖలో సవరించి జీరో బిల్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక వేళ దరఖాస్తు పెండింగ్ లో ఉన్నట్లయితే దరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలుపై చర్యలు తీసుకోరని తెలిపారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**కాగజ్ నగర్ టౌన్,28 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని పెట్రోల్ పంప్ జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ప్రయోగాలను పిల్లలను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఉన్నటువంటి అంతర్గతంగా శక్తులను వెలికి తీసి వారిలోని ప్రతిభను మెరుగుపరచడానికి సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. అధ్యాపకులు పిల్లలను ప్రోత్సహించి వారికి సైన్స్ పట్ల మక్కువను కలిగించే విధంగా తరగతి గదుల్లో ప్రయోగాలను చేయించి వారి చేత కూడా సైన్స్‌కు సంబంధించినటువంటి ఆక్టివిటీస్‌ను ప్రయోగాలను ప్రాజెక్టులను తయారు చేయించాలని సూచించారు. దీనితోపాటు విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించిన క్విజ్‌ను, వ్యాసరచన పోటీ,ఉపన్యాస పోటీలను కూడా నిర్వహించారు. దీనిలో విజేత అయినటువంటి విద్యార్థులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాజయ్య, సైన్స్ ఉపాధ్యాయుడు మామిడాల తిరుపతయ్య, రోజారమణి, కేశవ్,అనీష్ అహ్మద్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన విలువలతో గడిపిన, మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తి హనుమంత్ రెడ్డి

**నిర్మల్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**

ఎంతో ఉన్నతమైన విలువలతో తన జీవితాన్ని గడిపిన వ్యక్తి అల్లోల హనుమంతు రెడ్డి అని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం నిర్మల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో హనుమంత్ రెడ్డి పదవరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు అనంతరం మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కిరణ్ రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి వ్యాపార పరంగా హనుమంత్ రెడ్డి మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు తమ కుటుంబం రాజకీయాల్లోకి రాకముందే వ్యాపారంలో హనుమంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ఇటీవల పరమపదించడం తమను తీవ్రంగా కలిసిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో అల్లోల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా విశిష్ట సేవలు...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ను ఆకస్మికంగా తనిఖీ చేసి హబ్లో జరిగే పరీక్షలు, రేడియాలజీలో జరిగే ఎక్స్రే, మామోగ్రం సేవలు, సిబ్బంది వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు హబ్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు / కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు / ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రాలు / ప్రభుత్వ ఆసుపత్రులు /మాతా శిశు కేంద్రం /



బస్తీ దవాఖానాల ద్వారా 28 రకాల వైద్య పరీక్షలకు సంబంధించి 29 వేల 858 మంది నుండి 52 వేల 45 రక్త నమూనాలు సేకరించి 93 వేల 261 పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య సేవల నిమిత్తం హబ్కు వచ్చే రక్త నమూనాలను నిర్ణీత సమయంలోగా పరీక్షించి నివేదికను సంబంధిత ఆసుపత్రికి అందించాలని ఆదేశించారు. అనంతరం హబ్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా ప్రగతి నివేదికలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ హెడ్ డా. బి.సృజన, డా. ఎస్. షాలిని, మేనేజర్ నామాల వెంకటేష్, రేడియోగ్రాఫర్ వి.ప్రసూనలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.రమేష్, డి.ఈ.ఓ. జి.వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణ సదుపాయం ద్వారా ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్








**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

రుణ సదుపాయం కల్పించడం ద్వారా వివిధ రంగాలలో ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రిటైల్ ఎక్స్పో-2024 కార్యక్రమానికి రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. సి.జి.ఎం. సుధీర్ కుమార్ ఝా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆర్.ఓ. డి.జి.ఎం. అపర్ణారెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతితో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ అందించే వివిధ రిటైల్ లోన్ ఉత్పత్తుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా రిటైల్ ఎక్స్పో-2024ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, తనఖా రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ., వ్యవసాయం, రిటైల్ సి.ఎ.ఎస్.ఎ. డిపాజిట్లకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రఖ్యాత బిల్డర్లు, కార్ డీలర్లు, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ల ద్వారా సదుపాయాలపై వివరించడం జరిగిందని, జిల్లా ప్రజలు బ్యాంకు ద్వారా అందజేసే పథకాలపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆర్.ఓ. డి.జి.ఎం మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత 105 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తుందని, తక్కువ వడ్డీ రేటుతో అందించే పథకాలలో అత్యుత్తమమైనదని తెలిపారు. 8.35 శాతంతో గృహరుణాలు, 8.80 శాతంతో వాహన రుణాలు, 8.70 శాతంతో ఎలక్ట్రిక్ కార్ రుణాలు, స్వదేశీ విద్య కోసం 7 లక్షల 50 వేల రూపాయల వరకు ఎలాంటి భద్రత లేకుండా విద్యా రుణం, విదేశాల్లో చదువుకోవడానికి ఎంపిక చేసిన ప్రముఖ సంస్థల కోసం 40 లక్షల రూపాయల కొలేటరల్ ఉచిత విద్యా రుణం, 11.25 శాతం నుండి ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ, డి.ఆర్.హెచ్.లు మురళీకృష్ణ, వై.సురేశ్, ఎ.జి.ఎం. పి.శ్రీరామ్, ఎం.ఎల్.పి., ఆర్.ఎల్.పి. అధినేతలు వికాస్కుమార్, మారుతి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్మాస్ కాంతయ్య, కార్యదర్శి చిలువేరు వైకుంఠం, మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్ లోని వివిధ శాఖలకు చెందిన బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల నైపుణ్యాన్ని పెంచుతాయి

## - చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలిచి పిల్లల నైపుణ్యాన్ని పెంచుతాయని మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్, పట్టణ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ లు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చైతన్య పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకంలో విద్యార్థుల మేధస్సు, సృజనాత్మకతకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయని తెలిపారు. ఏడాదికి ఒకసారి కాకుండా ప్రతి మూడు నెలలకు ఒక్కసారైనా పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించుకోవడం వల్ల శాస్త్ర సాంకేతిక అంశాలపై అభివృద్ధి చూపుతున్న బాలలు భవిష్యత్తులో ఆయా రంగాల్లో శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు పరిశోధన దిశగా ఈ కార్యక్రమాలు వారిని ఆలోచింపచేస్తాయన్నారు. ఇట్టి వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు అరవై మంది విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించగా చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ఎం రాజు, ఏజెడ్ఏసి శివ కోటేశ్వరరావులు పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎర్ర సంపత్, సి బ్యాచ్ రవి, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు పదవి విరమణ పొందుతున్న శాంతాబాయికి శుభాకాంక్షలు తెలిపిన వారి ఆత్మీయులు

**ముధోల్ (లోకేశ్వరం),ఫిబ్రవరి28,సూర్య మేజర్ న్యూస్ :**



లోకేశ్వరం మండలంలో గల గడచాందా గ్రామంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో వాచ్ వుమెన్ గా విధులు నిర్వహిస్తున్న ముధోల్‌కి చెందిన జోందలే శాంతాబాయి నేడు(గురువారం)పదవి విరమణ పొందుతున్నారు.ఈ సందర్భంగా వారి ఆత్మీయులు, శ్రేయోభిలాషులు బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. విధుల్లో ఎవరిని బాధపెట్టకుండా నిస్వార్థంగా విధులు నిర్వహిస్తూ అందరి మెప్పు పొందరన్నారు. పదవి విరమణ అనంతరం నూరేళ్ల ఆరోగ్యాంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.జ్యోతి సంజయ్, సుజాత నాగభూషణ్,విశాఖ సునిల్, సుప్రియ అనిల్ తదితరులు పదవి విరమణ పురస్కరించుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# సదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



**చింతలమానేపల్లి,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

మండలకేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల మండల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.ఎంపీపీ డుబ్బుల నానయ్య మాట్లాడుతూ వ్యవసాయ శాఖతో పాటు ఆయా శాఖల మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఏఈఓ.లు సైతం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.డబ్బాబిధరంపెల్లి పాఠశాల అద్దే భవనంలో కొనసాగుతుందని సూచించారు.రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించారని నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.ఉపాధి హామీ పనులు గ్రామాలలో ఇప్పటికి మొదలు పెట్టకుండా ఏంచేస్తున్నారని రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు మట్టి రోడ్లు వేయాలన్నారు. గుంతలు.మరుగుదొడ్ల డబ్బులు రావడం లేదని అన్నారు.రుద్రపూర్.గంగపూర్. చింతలమానేపల్లి.కర్జెల్లీ.లంబడి హేట్టి గ్రామాల్లో అస్సలు పైప్ లైన్ వేయలేదని అన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజ్ గౌడ్,ఎంపీడీవో ప్రసాద్,జడ్పీటీసీ డుబ్బుల శ్రీదేవి.కో అప్షన్ సభ్యుడు నాజీం హుస్సేన్,మండల విద్యాధికారి సోమయ్య.ఏఓ.రామకృష్ణ.ఏఈ. రవీందర్. అంగన్ వాడి సూపర్ వైజర్ శంకరమ్మ. ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులుగా సతీష్

**నిర్మల్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులుగా నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన సతీష్ చంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కన్వీనర్ సుమిరాన్ కొమర్రాజు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ చంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేపట్టి, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

# కుబీర్ వారసంతను మార్చాలని భైంసా డివిజన్ డిఎల్పిఓ కు వినతి పత్రం

**కుబీర్,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న వారసంతను కుబీర్ గ్రామంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ రోడ్డుకు మార్చాలని కోరుతూ కుబీర్ మండల్ సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి భైంసా డివిజన్ డిఎల్పిఓ మొహమ్మద్ మోజం హుస్సేన్ కు వినతి పత్రం అందిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వారసంత సమయంలో రోడ్డుపై కూరగాయల అమ్మక,విక్రయ దారుల వల్ల రహదారి రద్దీగా మారి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని,ఒక్కో వాహనం మార్కెట్ నుంచి బయటకు వెళ్లాలంటే కనీసం 30 నిమిషాల సమయం పడుతుందన్నారు.అలాగే పాత బస్టాండ్-కొత్త బస్టాండ్ రోడ్డుపై ఎక్కువగా వాహన రద్దీ ఉండదని,అంతేకాక మార్కెట్ గ్రామం మధ్యలో వుంటే అందరికి సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా వర్షాకాల సమయంలో వారసంత పూర్తయిన తర్వాత అమ్మకదారులు ప్రక్కనే ఉన్న మురికి కాలువలలో కూరగాయల వ్యర్థాలు పారేయడం వల్ల మురికి కాలువలలోని నీరు కాలువలలో నుండి బయటకు వచ్చి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి,మందిరం,సమీపంలోని ఇళ్లల్లోకి చేరి ఇబ్బందిగా మారిందని అన్నారు.అలాగే పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు గల ఇంటి యజమానులు తమ ఇంటి ముందర వారసంత నిర్వహణకు ఎటువంటి అభ్యంతరాలు లేవని వారి యొక్క సంతకాల ప్రతిని ఈనెల 19న ఎమ్మార్వో,ఎంపీడీవో లకు వినతిపత్రం రూపంలో అందించామని తెలిపారు.కావున వారసంతను తేదీ 29-02-2024 గురువారం నుండి పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ లోకి మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాపీయింగ్ కు అధికారుల ప్రోత్సాహమా? నిర్లక్ష్యమా?

**- మొదటి రోజే మాస్ కాపీయింగ్**
**-పట్టించుకోని అధికారులు**



పరిసరాల్లో పడేసి ఉన్న చిట్టీలు



చిట్టీలు జమ చేస్తున్న సిబ్బంది

**బెజ్జూర్,ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్,**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఇట్టి పరీక్షలకు మొత్తం 201 మంది విద్యార్థులకు గాను 14 మంది గైరాహాజరైనట్లు సిఎస్ జ్ఞానేశ్వర్ తెలిపారు.ఇవి ప్రారంభమైన మొదటి రోజే పరీక్ష అనంతరం కళాశాల పరిసరాల్లో విద్యార్థులు పరీక్ష రాయడానికి వినియోగించిన చిట్టీలు దర్శనమిచ్చాయి.కనిపించిన చిట్టీలను ఫోటో తీయడానికి వెళ్లగా అక్కడి సిబ్బంది సైతం అప్పుడే వాటిని కుప్పలు చేస్తూ కనిపించారు.ఇట్టి విషయమై పరీక్ష కేంద్రం సిఎస్ జ్ఞానేశ్వర్‌ను వివరణ కోరగా తమకు అవేవీ తెలియవని ఇప్పటివరకు తన దృష్టికి రాలేదని పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సమాధానం ఇచ్చాడు.అంటే తన పరిసరాల్లో ఏమి జరుగుతుందో కూడా తెలియకుండా పరీక్ష సెంటర్లో విధులు నిర్వహిస్తున్నారని అర్థం.పరీక్ష సెంటర్ బాధ్యత గల వ్యక్తి ఇలా ఉంటే విద్యార్థులకు కాఫీఇంగ్‌కు ఇక ఏ ఇబ్బందీలేదు.ఇదంతా విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడానికే వారు పనిచేస్తున్నట్లు ఉంది.దీనివల్ల బాగా కష్టపడి పరీక్షలు రాసే విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని,వారికి న్యాయం జరగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఇలా ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలిగితేసి మంచి జ్ఞానవంతులుగా తయారు చేసే విద్యావ్యవస్థలో ఇలాంటివి చాలా నష్టం కలిగిస్తాయని,ఇలా జరిగితే విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందికరంగా ఉంటుందని ఉన్నత చదువులు చదవడానికి ముందుకు సాగలేరని పలువురు చర్చించుకుంటున్నారు.




పరీక్షా కేంద్రం నుండి వెళ్తున్న విద్యార్థులు

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



**వాంకిడి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయ పాఠశాలల విద్యార్థులు పేపర్లతో తయారు చేసిన నూతన ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. కనర్గాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు, ప్రీతం సింగ్, రజిత, శ్రీవాణి, ఇస్తారి ఓమన్, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్‌లో...**



మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో జాతీయ



సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బుధవారం పలు ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థులు తమ నైపుణ్యలతో తయారు చేసిన పరికరాలను పదర్శించారు. మంచిర్యాల పట్టణంలోని నారాయణ స్కూల్ లో సైన్స్ దినోత్సవంతో పాటు అకాడమిక్ ఫేయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఏజీఎం చైత్యన్య రావు మాట్లాడుతూ, సామాజిక అంశాలనే ఆవిష్కరణలుగా మలిచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని తెలిపారు. పిల్లలలో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీయడానికి నారాయణ స్కూల్ ముందుంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాడిశెట్టి కవిత, డిన్ వెంకటస్వామి, వైస్ ప్రన్సిపల్ అమల, హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ శ్రావణి, ఎఓ సంతోష్ కుమార్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపత్కాలంలో ప్రజలకు అమూల్యమైన వైద్య సేవలందిస్తాం
## ఆర్ఎంపి వైద్యుడు కట్ల శ్రీనివాస్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ ఆపత్కాలంలో ప్రజలకు అమూల్యమైన వైద్య సేవలు అందించటమే మా ప్రధాన కర్తవ్యమని ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ మందమర్రి పట్టణ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆర్ఎంపీలుగా అహర్నిశలు కృషి చేస్తూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని తెలిపారు. బీదవాళ్లకు సామాజిక దిశగా తమ వంతు పూర్తి సహాయాన్ని అందిస్తూ చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గ సమావేశం నిర్వహించి వైద్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నామని కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షులుగా కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాజుల శంకర్, కోశాధికారిగా ఏ లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు గోనె గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతల పోశం, బి జనార్ధన్, ఎ సాంబమూర్తి,



ప్రచార కార్యదర్శులుగా నాగిరెడ్డి, వెంకటేష్, మతిన్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు కొక్కుల రమేష్, గోనే సత్యం, చక్రపాణి, కమిటీ సభ్యులుగా ఆరే రాజేశం, ఆంజనేయులు, పుల్లా రమేష్, ఐలేను రాజు, గంధం శ్రీనివాస్, జే రవి, తిరుపతి నూతన కమిటీలో ఎన్నికయ్యారని తెలిపారు.

## నిమిషం ఆలస్యం - పరీక్షకు నిరాకరణ



**కడెం,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుదవరం ఉదయం 9 గంటల నుండి జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు దాదాపు 23 నిమిషాల పాటు ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి రావడంతో సంబంధిత ముగ్గురు విద్యార్థులను పరీక్ష కేంద్రంలలోకి సిబ్బంది అనుమతించలేదు. నిమిషం నిబంధనతో విద్యార్థులను సిబ్బంది అనుమతించక పోవడం పట్ల విద్యార్థులు తీవ్ర అసంతృప్తితో వెనుతిరిగారు. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఇంటర్ పరీక్షల నిబంధనలను తప్పక ఫాలో కావాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

## బీజేపీలో రిజర్వ్‌డ్ స్థానాల్లో కొత్త కిరికిరి!
### పెద్దపల్లి టికెట్ కోసం ఢిల్లీలో మకాం వేసిన కొయ్యల ఎమాజీ

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ: బీజేపీలో రిజర్వ్‌డ్ స్థానాల్లో కొత్త కిరికిరి మొదలైంది. ఆ లోక్ సభ స్థానాల్లో దాదాపుగా బయటి నేతలకే ప్రయారిటీ ఇస్తున్నారనే ప్రచారం జరుగుతుండటంతో స్థానిక నేతలు, ఎంపీ టికెట్ ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. ఇన్ని రోజులు కష్టపడింది తామైతే టికెట్ ఇతరులకు కేటాయిస్తామంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత, గిరిజన నేతల రాజకీయ ఎదుగుదలపై పార్టీ ఇలా వివక్ష చూపడం సరికాదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. తమను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నారని, పార్టీలోని నేతలకు ఇంకెప్పుడు అవకాశమిస్తారని పలువురు నేతలు ప్రశ్నిస్తున్నారు. కష్టం ఒకరిదైతే. ఫలితం ఇంకొకరికి దక్కుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలోనూ ఇలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ సొంత పార్టీ నేతలను కాదని పలువురు పారాచూట్ నేతలకు కాషాయ పార్టీ అవకాశం కల్పించింది. దీనిపై రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళనలు, ధర్నాలు సైతం జరిగాయి. అయినా పార్టీ బయటి వ్యక్తులకే ప్రయారిటీ ఇస్తుండటంపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో టికెట్లు దక్కించుకున్న పారాచూట్ నేతలు ఎన్నికల సమయంలో వచ్చి హడావుడి చేసి ఎలక్షన్ తర్వాత కనుమరుగైపోయారని మండిపడుతున్నారు.రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి ఎస్సీ రిజర్వ్‌డ్ కాగా.. మహబూబాబాద్, ఆదిలాబాద్ ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు. అయితే, ఈ స్థానాల్లో పార్టీ నుంచి పలువురు టికెట్లు ఆశిస్తున్నారు. కానీ, వారిని కాదని పార్టీ బయటి నేతలకు ప్రియారిటీ ఇస్తుండటంపై సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేసేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ఆసక్తి చూపుతున్నారు. కానీ, బీజేపీ మాత్రం ఆ స్థానాన్ని బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు, ఆయన తనయుడిని చేర్చుకుని ఇద్దరిలో ఒకరికి టికెట్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. ఇక వరంగల్ స్థానం నుంచి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ ఆసక్తి చూపుతున్నారు.అయితే, ఆ స్థానంలోనూ బీఆర్ఎస్ నేత అరూరి రమేష్‌ను చేర్చుకుని టికెట్ ఇవ్వాలని, ఆయన చేరకుంటే అప్పుడు కృష్ణ ప్రసాద్‌కు ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. కాగా, వరంగల్ స్థానాన్ని విజయరామారావు కూడా ఆశించారు. కానీ, ఆయనకు టికెట్ ఇవ్వడం కుదరదని పార్టీ నుంచి ఇప్పటికే సంకేతాలు వెళ్లినట్లు తెలుస్తోంది. ఇక పెద్దపల్లి స్థానం నుంచి కొయ్యల ఎ మాజీ ప్రయత్నాలు మొదలుపెట్టారు. మహబూబాబాద్ స్థానాన్ని హుస్సేన్ నాయక్ ఆశిస్తుండగా పార్టీ మాత్రం బీఆర్ఎస్ నేతను చేర్చుకుని ఆయనకు ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఆదిలాబాద్ టికెట్‌ను సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు ఆశిస్తుండగా ఆయనకు ఇవ్వబోరనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ స్థానంలో మాజీ మంత్రి నగేశ్‌కు చాన్స్ ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో స్థానిక నేతలు అసంతృప్తితో, ఆగ్రహంతో ఉన్నారు. మరి వారి అసంతృప్తిని, ఆగ్రహ జ్వాలలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఎలా కంట్రోల్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## గ్రామాల్లో సిసి రోడ్ ప్రారంభం



**లక్షెట్టిపేట,ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్:**

మౌళిక సదుపాయల కల్పనకు కాంగ్రెస్ సర్కారు నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగళి రమేష్ పేర్కొన్నారు. బుధవారం లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామ పంచాయతీలో ప్రారంభమైన ఎంఎన్ఆర్ఈజీఎస్, సీసీ రోడ్డు పనులను మండల అధ్యక్షులు పంచాయతీ రాజ్ ఏఈ. విక్రమ్, మాజీ ఉపసర్పంచ్ సత్తవ్వ, రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్ సర్కార్ కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పోచయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మొగిలి, మహేందర్, రాజలింగు,రాజలింగు,శీను, ఆనంద్, రాజన్న, యేసయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మందమర్రి సీఐ గా కే శశిధర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

పోలీసు శాఖలో బదిలీల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో మందమర్రి సీఐ గా కే శశిధర్ నియామకం అయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇప్పటికే పోలీసు శాఖలో భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలు, ఎస్సైల ను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం బుధవారం 65 మంది సీఐ లకు స్థాన చలనం కలిగిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఎల్లారెడ్డి పేట్ సర్కిల్ లో విధులు నిర్వహించిన కే శశిధర్ బదిలీల్లో భాగంగా మందమర్రి సీఐగా నియామకం అయ్యారు.




## విద్యార్థులు పరీక్ష సమయంలో ఆందోళన చెందవద్దు
### - యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆందోళన చెంది డిప్రెషన్ కు గురి కావద్దని, ఒత్తిడిని అధిగమించి చదువు పై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ సూచించారు. బుధవారం మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ లకు ఆయన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశ పెట్టె సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గద్దం శ్రీనివాస్, ఎల్పుల కిరణ్ కుమార్, ఒరుగంటి సురేందర్, సాయి, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, అష్రాఫ్, నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఉపాధ్యక్షుడిని సన్మానించిన పలువురు బిజెపి నాయకులు

**సోన్, ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బిజెపి పార్టీకి చెందిన అంకుల నాగయ్యను బుధవారం పలువురు మండల బిజెపి నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అంకుల నాగయ్య రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, తెలంగాణలో అధిక ఎంపీ సీట్లు గెలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి బర్ల మానస హరీష్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫక్రుద్దీన్, అరికెల గంగన్న, మార గంగారెడ్డి, ఎంపిటిసిలు మెట్టు రాజేశ్వర్, మార మల్లవ్వ, అంకం శ్రీనివాస్, జక్క రాజేశ్వర్, హైమద్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

